తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 158 శనివారం 20-04-2024 పేజీలు : 5

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

నల్లగొండ నేతల మధ్య 'పవర్' ఫుల్ డైలాగ్ వార్..

యాదాద్రి పవర్ ప్లాంట్ చుట్టే రాజకీయం..

నల్లగొండ :పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ప్రారంభం కావడంతో నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. నల్లగొండ జిల్లాలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య యాదాద్రి పవర్ ప్లాంట్ మంటలు రేపుతోంది. కోమటిరెడ్డి బ్రదర్స్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిల మధ్య విమర్శల పర్వం.. వ్యక్తిగత దూషణల దాకా వెళ్ళింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లో మరింత దూకుడు పెంచింది.

పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ప్రారంభం కావడంతో నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. నల్లగొండ జిల్లాలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య యాదాద్రి పవర్ ప్లాంట్ మంటలు రేపుతోంది. కోమటిరెడ్డి బ్రదర్స్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిల మధ్య విమర్శల పర్వం.. వ్యక్తిగత దూషణల దాకా వెళ్ళింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లో మరింత దూకుడు పెంచింది. సెట్టింగ్ ఎంపీ స్థానాలను కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్.. వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి తెరుకుంటున్న బీఆర్ఎస్.. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఎన్నికలవేళ కోమటిరెడ్డి బ్రదర్స్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మధ్య 'పవర్' ప్రారంభమైంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేరాజగోపాల్ రెడ్డిలకు, బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి నడుమ విమర్శల పర్వం తార స్థాయికి చేరింది. రాజకీయ విమర్శలతో మొదలైన వార్ వ్యక్తిగత దూషణల దాకా వెళ్లింది. వీరి మధ్య యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ మంటలు రేపుతోంది..రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోని కూలిపోతుందని గులాబీ అధిపతి కేసీఆర్, కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కూడా విమర్శలు ఎక్కుపెట్టారు. రేవంత్ రెడ్డి బిజెపిలో చేరడం ఖాయమని జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఈ విమర్శల దాడికి ప్రతిగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయన సోదరుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. జగదీష్ రెడ్డి పై పొలిటికల్ అటాక్ చేశారు. తన అవినీతి అక్రమాలను

కప్పిపుచ్చుకునేందుకే రేవంత్ సర్కార్, తమపై మాజీ మంత్రి జగదీష్ జగదీష్ రెడ్డి విమర్శిస్తున్నారని కోమటిరెడ్డి బ్రదర్స్ మండిపడ్డారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 2015లో యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో ప్యూ– నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనంగా కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది.

తాజాగా పవర్ ప్లాంట్ అంచనా వ్యయం రూ.50 వేల కోట్లకు చేరడంతో ప్లాంట్ నిర్మాణ పనులపై రేవంత్ సర్కార్ విచారణకు ఆదేశించింది.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అనువు కాని ప్రాంతంలో ఏర్పాటు చేసి అంచనా వ్యయాన్ని జగదీశ్ రెడ్డి పెంచారని, ఈ పవర్ ప్లాంట్‌లో రూ.40 వేల కోట్ల రూపాయల అక్రమాలు జరిగాయని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. తెర వెనుక కాంట్రాక్ట్ పనులను నామినేషన్ పద్ధతిలో అనుచరులకు అప్పగించారని, తద్వారా కేసీఆర్, జగదీశ్ రెడ్డి వేల కోట్ల దోపిడీకి పాల్పడ్డారని బ్రదర్స్ ఆరోపిస్తున్నారు. ఇందులో రూ.10 వేల కోట్ల రూపాయలు జగదీశ్ రెడ్డి అవినీతికి పాల్పడ్డాడని బ్రదర్స్ చెబుతున్నారు. ఈ కుంభకోణంపై ఇప్పటికే విచారణ ప్రారంభమైందని, త్వరలో జగదీష్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయమని కోమటిరెడ్డి బ్రదర్స్ విమర్శించారు.ప్రభుత్వం, జెన్కో మధ్య జరిగిన ఒప్పందమని జగదీశ్ రెడ్డి అంటున్నారు. నిర్మాణ పనులు నాణ్యత, నిజాయితీగా చేపట్టేందుకే అప్పటి ప్రభుత్వం బీహెచ్ఈఎల్‌కు అప్పగించిందని జగదీశ్ రెడ్డి అన్నారు. దీంట్లో అవినీతి జరిగిందని నిరూపిస్తే దేనికైనా సిద్ధమైనని సవాల్ చేశారు. వందరోజుల కాంగ్రెస్ పాలనలో తమపై చేసిన ఆరోపణలను నిగ్గు తేల్చలేకపోయారని ఆయన విమర్శించారు.పార్లమెంట్ ఎన్నికలవేళ కోమటిరెడ్డి బ్రదర్స్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మధ్య ప్రారంభమైన రాజకీయ విమర్శలు.. వ్యక్తిగత దూషణల వైపు వెళ్లాయి. అధికారాన్ని అడ్డుపెట్టుకుని సామాన్యుడిగా ఉన్న జగదీష్ రెడ్డి వేలకోట్ల ఎలా సంపాదించారని కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రశ్నించారు. దీనికి ఘాటుగా జగదీష్ రెడ్డి కూడా స్పందించారు. ఎవరు అవినీతికి పాల్పడ్డారో, ఎవరు, ఎన్ని కోట్లు సంపాదించారో, సొంత ఊళ్లకు పోయి చర్చిద్దామని జగదీష్ రెడ్డికి సవాల్ విసిరారు.

రుణమాఫీ పేరిట కాంగ్రెస్ దగా

అబద్ధాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పోటాపోటీ- ఆరు గ్యారెంటీలు కావవి నూరు అబద్ధాలు

భట్టి మాటలపై మాజీ మంత్రి హరీశ్ ఫైర్-భట్టి వ్యాఖ్యలు 70 లక్షల రైతులను వంచించటమే

అన్నదాతల పాలిట శాపాలుగా కాంగ్రెస్, బీజేపీరైతు హామీల అమలుకు పోస్టు కార్డు ఉద్యమం

సిద్దిపేట/కోహీర్/సంగారెడ్డి: వంద రోజుల్లో రైతు రుణమాఫీ చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులను వంచించిందని మాజీమంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. శుక్రవారం ట్విట్టర్‌లో డిప్యూటీ సీఎం భట్టి వ్యాఖ్యలపై మండిపడ్డ హరీశ్.. సిద్దిపేట నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్, బీజేపీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జహీరాబాద్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన ఈద్–మిలాప్ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌తో కలిసి పాల్గొన్న ఆయన.. మీడియాతో మాట్లాడారు.'కాంగ్రెస్‌లో అబద్ధాల పోటీ కొనసాగుతున్నది. ఆ పార్టీ ఆరు గ్యారెంటీలు నూరు అబద్ధాలతో సమానం. 100 రోజుల్లో రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వలేదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొనటం రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులను ఘోరంగా వంచించటమే. డిసెంబర్ 9నే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో చెప్పడమే గాక, సీఎంగా తొలి సంతకం రుణమాఫీపైనే అని చెప్పిన విషయం భట్టికి తెలియనట్టు నటించటం హాస్యాస్పదం.అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డితో భట్టి విక్రమార పోటీ పడుతున్నారు. నిరుద్యోగ భృతిపై కాంగ్రెస్ ఎలాంటి హామీ ఇవ్వలేదని నిండు అసెంబ్లీలో ప్రకటించి అభాసుపాలైన భట్టి.. తాజాగా రుణమాఫీపై కూడా నాలుక మడతబెట్టారు. ఏరుదాటే దాకా ఓడ మల్లన్న.. ఏరు దాటాక బోడి మల్లన్న అన్నట్టు ఉన్నది కాంగ్రెస్ నాయకుల పరిస్థితి. ఎన్నికల ముందు హామీల వర్షం గుప్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ, అయిపోయాక మొండి చేయి

చూపిస్తున్నది. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా బుద్ధి చెప్తారు. నిన్న నిరుద్యోగభృతిపై ఎగవేత, నేడు రైతు రుణమాఫీపై దాటవేత ధోరణి.కాంగ్రెస్ నేతల మోసాలకు సాక్షాలివిగో' అంటూ భట్టి వ్యాఖ్యలను పోస్ట్ చేశారు. రైతులకు ఇచ్చిన ఏ హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోలేదని, అడ్డగోలు హామీలతో గద్దెనెక్కిన ఆ పార్టీ ఇప్పుడు రైతులను అన్నివిధాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు. మారెట్లకు వడ్లు వచ్చినా ఎందుకు కొనటం

ఇక్కడ కాపలా ఉన్నది రేవంత్ రెడ్డి... హైటెన్షన్ వైర్‌లాంటి వాడిని: కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి

- మా ఎమ్మెల్యేలను ముట్టుకుంటే మాడి మసైపోతావని హెచ్చరిక - కారు షెడ్డుకు పోయింది... ఇక అది బయటకు వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా - బీఆర్ఎస్ పదేళ్లలో పాలమూరుకు చేసిందేమీ లేదని విమర్శ

పాలమూరు: తమతో 20 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఇక్కడ కాపలా ఉన్నది రేవంత్ రెడ్డి... మా ఎమ్మెల్యేలను ముట్టుకుంటే మాడి మసైపోతావని హెచ్చరించారు. తాను హైటెన్షన్ వైర్ లాంటివాడినని... ముట్టుకుంటే షాక్ కొడుతుందన్నారు. ఆయన శుక్రవారం మహబూబ్ నగర్ లోక్ సభ అభ్యర్థి వంశీచంద్ రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కారు షెడ్డుకు పోయిందని... ఇక అది బయటకు వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. ఆ కారు పూర్తిగా పాడైపోయిందన్నారు.కాంగ్రెస్ హయాంలో పాలమూరు కోసం ఎన్నో ప్రాజెక్టులు చేపట్టామని, కానీ బీఆర్ఎస్ పాలించిన పదేళ్లలో ఈ జిల్లాను ఏడారిగా మార్చారని మండిపడ్డారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదాను తీసుకు వచ్చారా? అని బీఆర్ఎస్‌ను ప్రశ్నించారు. పార్లమెంట్‌లో నిద్రపోవడానికే బీఆర్ఎస్‌కు ఓటేయాలని చురక అంటించారు. లోక్ సభ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.పాలమూరును కేసీఆర్

పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఇక్కడి నుంచి కేసీఆర్ గెలిచారు. కానీ చేసింది మాత్రం

మిగతా 2లో

కరెంట్ కోతలంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం: భట్టి

హైదరాబాద్: కరెంట్ కోతలంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రైతు బంధు కోసం ఏడు వేల కోట్లు రెడీగా ఉంచామని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అబద్ధం చెప్పారని, ఆ ఏడు వేలకోట్లు ఎవరి అకౌంట్‌లోకి వెళ్లాయని భట్టి ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై అన్ని అబద్ధాలే చెప్పారని, ప్రస్తుతం బిఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నామని పేర్కొన్నారు. రైతులలో 93 శాతం మందికి రూ. 5500 కోట్లు రైతు బంధు విడుదల చేశామని భట్టి ప్రకటించారు. మహాలక్ష్మి స్కీం ద్వారా మహిళలకు ఫ్రీజర్నీ కల్పించామని, ఇప్పటికే ఫ్రీ టికెట్ల కింద ఆర్‌టిసి సంస్థకు రూ.1020 కోట్లు ఇచ్చామని, మధ్యాహ్న భోజనానికి మహిళా సంఘాలకు నిధులిచ్చామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రతిపక్షాలకు భట్టి సవాల్ విసిరారు. ధనిక రాష్ట్రంలో కొందరే లాభపడ్డారని, ధనిఖ రాష్ట్రంలో ఏడు లక్షల కోట్లు అప్పులు ఎందుకు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ రాగానే కరువు వచ్చిందని బిఆర్ఎస్సోళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అధికారంలోకి రాగానే శ్వేతపత్రాల ద్వారా వాస్తవాలు వివరించామన్నారు.

కపటనీతికి మారుపేరు కాంగ్రెస్: కెటిఆర్

హైదరాబాద్: రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా యువతకు అరచేతిలో వైకుంఠం చూపించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. కెటిఆర్ తన ట్విట్టర్ లో కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. 120 రోజుల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులతో సహా అందరికీ ద్రోహం చేసిందని, కాంగ్రెస్ అగ్ర నేత ప్రియాంక గాంధీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు రూ. 4,000 నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారని ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అసలు అటువంటి హామీ ఇవ్వలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట మార్చడం వాళ్లకే సంస్కారానికి వదిలేస్తున్నామన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అన్ని వార్తాపత్రికల మొదటి పేజీలో తమ జాబ్ క్యాలెండర్ గురించి ప్రకటనలు ఇచ్చిందని, వాస్తవానికి బిఆర్ఎస్ హయాంలో భర్తీ చేసిన 30 వేల ఉద్యోగాలకు కేవలం నియామక పత్రాలను ఇచ్చి ఆ ఉద్యోగాలను నిస్సిగ్గుగా కాంగ్రెస్ ఖాతాలో వేసుకుందని చురకలంటించారు.అన్ని పోటీ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది కానీ తాము ఇచ్చిన హామీపై నిస్సిగ్గుగా యూ టర్న్ తీసుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ పరీక్ష ఫీజును రూ. 400 నుండి రూ. 2000 లకు (2 పేపర్లకు) పెంచిందని, ఎంఎల్ సి బల్మూరి వెంకట్ వంటి కాంగ్రెస్ నాయకులు ట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగ యువత గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా

ఢిల్లీ: ఓవైపు లోక్ సభ తొలి విడత ఎన్నికలకు పోలింగ్ జరుగుతోంది. మరోవైపు మిగతా ప్రాంతాల్లో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే నాలుగో విడతలో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు నోటిఫికేషన్ విడుదల కావడంతో ఆ రాష్ట్రాల్లో అభ్యర్థులు నామినేషన్లు వేస్తున్నారు.–ఇక తాజాగా లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇవాళ నామినేషన్ వేశారు. గుజరాత్‌లోని గాంధీనగర్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న ఆయన శుక్రవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. గుజరాత్ సీఎం పటేల్‌తో కలిసి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు.

రుణమాఫీ పేరిట కాంగ్రెస్ దగా

లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గన్నీ బ్యాగ్‌లు అందుబాటులో లేవని, రైస్‌మిలర్స్ అలాంట్‌మెంట్ కాలేదని తెలిపారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.2,203 ప్రకటించినా, 15 రోజుల నుంచి ధాన్యం కొనటం లేదని మండిపడ్డారు. ప్రభుత్వ మొద్దు నిద్ర వీడకపోవడంతో రైతులు వ్యాపారులకు తకువ ధరకు ధాన్యం అమ్ముకొని నష్టపోతున్నారని వెల్లడించారు.వ్యాపారులకు రూ.1,800కే క్వింటాల్ ధాన్యం అమ్ముకోవటంతో రైతులు రూ.400 నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 500 రూపాయలు బోనస్ ఇవ్వకపోగా, రైతులకు 400 బొక పెడుతున్నారని కాంగ్రెస్ సర్కారు తీరును ఎండగట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చివరి గింజవరకు కొని మద్దతు ధర ఇచ్చామని గుర్తుచేశారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేలు, రైతుభరోసా, కౌలు రైతుకు ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని మోసం చేసిందని విమర్శించారు. వరి, మకజొన్నకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కరువు.. కాలం తెచ్చింది కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని హరీశ్ విమర్శించారు. రాష్ట్రంలోని రెండు జిల్లాల్లోనే లోటు వర్షపాతం ఉన్నదని తెలిపారు. అవసరమైతే దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని, సీఎం, మంత్రులు ముఖం చాటేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా.. సీఎం కానీ, మంత్రలు కానీ ఒక్క రైతు కుటుంబాన్నీ పరామర్శించలేదని మండిపడ్డారు. నల్లచట్టాలు తెచ్చిన కేంద్ర బీజేపీ సర్కారు 700 మంది రైతులను పొట్టన పెట్టుకున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పెట్రో ధరలు పెంచి పేద, మధ్య తరగతి ప్రజలపై మోదీ సర్కారు మోయలేని భారం మోపిందని విమర్శించారు. దుబ్బాక ఎన్నికల ప్రచారంలో రైతులకు ఎడ్లు, నాగలి ఇస్తానని మోసం చేసిన బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావును దుబ్బాక ప్రజలు బండకేసి కొట్టారని తెలిపారు. దుబ్బాకలో చెల్లని వ్యక్తి మెదక్‌లో ఎలా చెల్లుతాడు? అని ఎద్దేవా చేశారు. జాతీయ పార్టీలు రైతుల పాలిట శాపాలుగా మారాయని విమర్శించారు. ఈ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని రైతులకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేదాకా పోరాటం చేయాలని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు పిలుపనిచ్చారు. రైతు వద్ద కల్లాల వద్దకు వెళ్లాలని, సీఎంకు పోస్ట్ కార్డు రాసి పంపాలని సూచించారు. ప్రతి గ్రామంలో పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టి రైతులకు అండగా నిలవాలని చెప్పారు. కొనుగులు కేంద్రాలు ప్రారంభించాలని రెవెన్యూ అధికారులను అడగాలని, లేనిపక్షంలో రైతులకు అండగా రాస్తారోకోలు, ధర్నాలు, ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని మైనార్టీలు కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీజేపీకి ఉపయోగపడుతుందని, బీఆర్ఎస్‌కు ఓటు వేస్తేనే వారికి భద్రత ఉంటుందని హరీశ్ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసిపోయాయని, ఎన్నికల్లో పరస్పరం సహకరించుకుంటున్నాయని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీ కనుసన్నల్లో పనిచేస్తున్నారని, ఆయన రాజకీయ పునాదులు ఆరెస్సెస్‌లో ఉన్నాయని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ఒరిజినల్ కాంగ్రెస్ కాదని, రేవంత్ ఎజెండా, రాహుల్‌గాంధీ ఎజెండా వేర్వేరు అని తెలిపారు. మైనార్టీలను రేవంత్ తన మంత్రివర్గంలోకి ఎందుకు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రంజాన్ తోఫాలను ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో అన్ని మతాల ప్రజలు సామరస్యంతో జీవించారని గుర్తుచేశారు. కరీంనగర్, వరంగల్, మల్కాజిగిరి, సికింద్రాబాద్‌లో బీజేపీ గెలిచేలా కాంగ్రెస్ సహకరిస్తున్నదని ఆరోపించారు. సెక్యులరిజాన్ని కాపాడాలంటే ఎంఐఎం సైతం బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు.

ఇక్కడ కాపలా ఉన్నది రేవంత్ రెడ్డి... హైటెన్షన్ వైర్‌లాంటి వాడిని: కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి

సున్నా అని విమర్శించారు. గతంలో పాలమూరుకు మంత్రి పదవులు కూడా దక్కలేదన్నారు. బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదన్నారు.

మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ స్థానాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి మహబూబ్ నగర్ లో శుక్రవారం నామినేషన్ వేశారు. వంశీచంద్ రెడ్డి నామినేషన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ– ఈ పదేళ్లలో పాలమూరుకు కెసిఆర్ ఏం చేశారు?.. ఏం చేశారని పాలమూరు ప్రజలు బిఆర్ఎస్ కు ఓటేయాలి? అని సిఎం ప్రశ్నించారు. 20 మంది ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని కెసిఆర్ అంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ హెచ్ టీ వైర్ లా తాను రక్షణగా ఉన్నానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మా ఎమ్మెల్యేలను ముట్టుకో.. మాడి మసైపోతావు అని సిఎం వార్నింగ్ ఇచ్చారు. పాలమూరు ప్రజలు కళ్లు తెరిచారు.. గడీల దొరలను నమ్మరని ఆయన వెల్లడించారు. తెలంగాణ కావాలన్న చిన్నారెడ్డిని గత పాలకులు పట్టించుకోలేదని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక చిన్నారెడ్డికి తగిన పదవి ఇచ్చి గౌరవించామన్నారు. మాదిగల వర్గీకరణ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలిపారు. మాదిగల వర్గీకరణ కోసం పార్లమెంట్, సుప్రీంకోర్టులో పోరాడదామన్నారు. నేను పాలమూరు బిడ్డను.. ఈ జిల్లా సమస్యలు పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

పదేళ్లుగా పాలమూరు జిల్లాను ఎడారిగా మార్చారని సిఎం మండిపడ్డారు. 14 లోక్ సభ సీట్లలో కాంగ్రెస్ పార్టీయే గెలవాలని రేవంత్ రెడ్డి తెలిపారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. మహబూబాబాద్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పాటును తప్పుబట్టిన ప్రధాని మోదీ, బీజేపీ నేతలు ఇక్కడ ఓట్లు ఎలా అడుగుతారు? అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటును అవమానించారని.. అందుకు తానే పార్లమెంట్‌లో సాక్షిని అన్నారు.'మిత్రులారా... నేను పార్లమెంట్‌లో ప్రత్యక్షసాక్షిని. మొన్న బడ్జెట్ సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ గారు మాట్లాడుతూ తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను తప్పుబట్టారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని అవమానించారు. అంతటితో ఆగలేదు. సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రజాస్వామ్యాన్ని పాతరేసి పార్లమెంట్ బంద్ చేసి తెలంగాణ బిల్లును ఆమోదించారని, ఆ తెలంగాణ బిల్లు చెల్లదని, తెలంగాణ రాష్ట్రం వద్దే వద్దని మోదీ పార్లమెంట్ సాక్షిగా మాట్లాడింది నిజం కాదా... ఈరోజు సిగ్గులేని కిషన్ రెడ్డిని అడుగుతున్నాను.. బీజేపీ నాయకులను... తెలంగాణ ఏర్పాటును ప్రశ్నించిన మీరు... తెలంగాణ ఏర్పాటు చేసిన సోనియాగాంధీని, కాంగ్రెస్‌ను తప్పుబట్టిన మీరు... ఏ మొహం పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో ఓట్లు అడుగుతారు?" అని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం చాలా అవసరమన్నారు. లోక్ సభ ఎన్నికల్లో మనం సీపీఐ, సీపీఎం, జనసమితి మద్దతును తీసుకున్నామన్నారు. మానుకోట కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ కంచుకోట అన్నారు. ప్రధాని మోదీ, గజ్వేల్ ఫామ్ హౌస్‌లో ఉండే కేడీ కలిసి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. వీరిద్దరు తోడు దొంగలని... ఇందులో ఒక దొంగను బండకేసి కొట్టి... రెండో దొంగను వదిలేస్తారా? అని ప్రశ్నించారు. కాళేశ్వరంలో లక్ష కోట్లు దోచుకుంటే ఇక్కడి కేడీకి మద్దతు పలికింది మోదీయే కదా అని ఆరోపించారు. కేసీఆర్ కమీషన్లకు కక్కుర్తిపడి ఆయనను జైలుకు పంపించలేదన్నారు. దేశంలో ఏ చట్టాలు వచ్చినా బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు పలికిందన్నారు.

తెలంగాణలో బిజెపి ఎక్కువ సీట్లు గెలుస్తుంది: కిషన్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణలో అన్ని పార్టీల కంటే బిజెపి ఎక్కువ సీట్లు గెలుస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ లోక్ సభ స్థానానికి బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నాలుగు సెట్ల నామినేషన్‌ను కిషన్ రెడ్డి దాఖలు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కిషన్ రెడ్డితో పాటు నిమినేషన్ సమర్పణలో ఎంపి లక్ష్మణ్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్ ఎంపిగా మరొక్కసారి అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చివరి శ్వాస వరకు బిజెపి జెండా కోసమే పని చేస్తానని, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్, బిజెపి మధ్యనే పోటీ ఉంటుందని, బిఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కవని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు.లోక్ సభ ఎన్నికల్లో భాగంగా బిజెపి సికింద్రాబాద్ ఎంపి అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న నేపథ్యంలో నల్లకుంటలోని శంకర మఠ్ ఆలయంలోని శ్రీ శృంగేరి అమ్మవారు, శివుని సన్నిధిలో నామినేషన్ పత్రాలను కిషన్ రెడ్డి ఉంచారు.

మీ కొడుక్కి ఓటేయకపోయినా... కనీసం ఆశీర్వదించండి: కాంగ్రెస్ నేత ఆంటోనీకి రాజ్‌నాథ్ సింగ్

- పథనంథిట్టలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏకే ఆంటోనీ కుమారుడు

- ఆంటోనీ ఇబ్బందిని అర్థం చేసుకోగలనన్న రాజ్‌నాథ్ సింగ్ - ఆయనపై కాంగ్రెస్ ఒత్తిడి ఉందని వ్యాఖ్య

ఢిల్లీ: మీ కొడుక్కి ఓటు వేయకపోయినా... కనీసం తండ్రిగా ఆశీర్వదించండి' అని కాంగ్రెస్ సీనియర్ నేత ఏకే ఆంటోనీకి కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విజ్ఞప్తి చేశారు. ఆంటోనీ తనయుడు అనిల్ ఆంటోనీ కేరళలోని పథనంథిట్ట నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఏకే ఆంటోనీ గారూ... మీకు ఓ విషయం చెప్పాలనుకుంటున్నా... మీరు మీ కుమారుడికి ఓటు వేయకపోయినా పర్లేదు.. కనీసం ఆశీస్సులైనా అందించండని పేర్కొన్నారు. కొన్ని రోజుల క్రితం ఆంటోనీ చేసిన వ్యాఖ్యలు తనకు ఆశ్చర్యం కలిగించాయన్నారు. ఆంటోనీ ఇబ్బందిని అర్థం చేసుకోగలనని... కాంగ్రెస్ ఒత్తిడి వల్ల అలా మాట్లాడి ఉండవచ్చునన్నారు. ఇటీవల ఏకే ఆంటోనీ మాట్లాడుతూ... బీజేపీ నుంచి పోటీ చేస్తున్న తన కొడుకు ఓడిపోవాలని, ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి గెలవాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీయే తన మతం అని వెల్లడించారు.

ప్రస్తుత ఎన్నికలు భారత్, దాని రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించినవని వ్యాఖ్యానించారు. తన తండ్రి వ్యాఖ్యలపై అనిల్ ఆంటోనీ కూడా ఘాటుగానే స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో కాలంచెల్లిన నేతలు ఉన్నారని... తన తండ్రి పరిస్థితిని చూస్తే జాలేస్తోందని పేర్కొన్నారు.బీజేపీ ప్రభుత్వం వచ్చాకే అయోధ్య రామ మందిరం కట్టామని, రామ రాజ్యం వచ్చిందని కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు. కిషన్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ కిషన్ రెడ్డి ఎంపీ అయ్యాక సికింద్రాబాద్ ఎలా డెవలప్మెంట్ అయ్యిందో చూస్తున్నామని తెలిపాడు. కిషన్ రెడ్డి అందరిలా కాదు.. ఆయన అవినీతి నాయకుడు కాదన్నారు. తెలంగాణ కోసం అనేక మంది చనిపోయారని పేర్కొన్నారు. రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిందన్నారు. బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకుందన్నారు. రాష్ట్రం కోసం బలిదానాలు చేసిన వారి ఆత్మలు శాంతించలేదన్నారు. బీజేపీ ప్రభుత్వంలో ఒక్క రూపాయి అవినీతి లేదన్నారు.

ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామన్నారు. ఆర్థికంగా అత్యంత వేగంగా ఎదుగుతున్నామని తెలిపారు. 2047 లోపు దేశం మూడో ఆర్థిక వ్యవస్థగా మారనుందన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేశాం.. జమ్మూ కాశ్మీర్ ఇప్పుడు స్వేచ్ఛగా భారత ప్రభుత్వంలో ఉందన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దు చేశాం.. బీజేపీ దేశంలోనే అత్యంత ప్రజాస్వామ్య పార్టీ అన్నారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధం జరుగుతుంటే.. అక్కడ మన విద్యార్థులు ఉన్నారని, రెండు దేశాలతో మాట్లాడి.. యుద్ధాన్ని ఆపి విద్యార్థులను తీసుకోవచ్చారు మోడీ అని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడ లేనంతగా దేశంలో డిజిటల్ ట్రాన్సాక్షన్స్ తీసుకువచ్చామని క్లారిటీ ఇచ్చారు.గతంలో 33– రిజ్వరేషన్ ఇస్తామని అన్నారు కానీ ఇవ్వలేదు కాంగ్రెస్ అన్నారు. మోడీ వచ్చారు.. చట్టసభల్లో 33– మహిళా రిజర్వేషన్ చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. దేశం ఇప్పుడు అత్యంత శక్తి వంతమైనదిగా అవతరించిందన్నారు. రక్షణ వ్యవస్థలో అత్యంత శక్తివంతంగా తయారు అయ్యామన్నారు. కిషన్ రెడ్డి నాతో పాటు పని చేశారన్నారు. మీ సమస్యలను.. మీ ఆలోచనలు కిషన్ రెడ్డి పార్లమెంట్ లో వినిపిస్తారని తెలిపారు. కిషన్ రెడ్డిని గెలిపించండి అని కోరారు. మల్కాజ్ గిరి అభ్యర్థిగా ఈటెలను గెలిపించాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆయన మంత్రిగా పని చేశాడని, బీఆర్ఎస్ అవినీతిని చూసి బయటకు వచ్చేశాడని కీలక వ్యాఖ్యలు చేశారు.

నార్సింగి ఓఆర్ఆర్ పై భారీ ట్రాఫిక్ జామ్ 5కిలో మీటర్ల మేర నిలిచిన వాహనాలు

హైదరాబాద్: నార్సింగి ఔటర్ రింగ్ రోడ్డు పై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. చిలుకూరు బాలాజీ ఆలయానికి బారులు తీరారు భక్తులు. దీంతో ఔటర్ రింగ్ రోడ్డు, పోలీస్ అకాడమీ, మొయినాబాద్ రూట్ లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. 5 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.చిలుకూరు బాలాజీ దేవాలయానికి గరుడ పూజ ప్రసాదం కోసం చాలామంది దంపతులు హైదరాబాద్ నగరానికి చేరుకొని చిలుకూరు దేవాలయానికి వేలాది సంఖ్యలో వెళుతున్నారు. ఇవాళ ఉదయం ఐదు గంటల నుంచి చిలుకూరు బాలాజీ ఆలయానికి బారులు తీరారు భక్తులు. సంతానం లేని వారి కోసం ప్రత్యేక తీర్థ ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి. ఈ తరుణంలోనే.. హైదరాబాద్ తో పాటు చుట్టూ పక్కల నుంచి భారీగా చేరుకుంటున్నారు భక్తులు. తరుణంలోనే.. ఔటర్ రింగ్ రోడ్డు, పోలీస్ అకాడమీ, మొయినాబాద్ రూట్ లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

కిలోమీటర్ల మేర నిలిచింది ట్రాఫిక్. . ట్రాఫిక్ లో స్కూల్ బస్సులు కూడా ఇరుక్కుపోతున్నాయి. విద్యార్థులు, ఆఫీసుకు వెళ్లే ఉద్యోగస్థులు. తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సరైన సమయానికి ఆఫీసుకి వెళ్లలేకపోతున్నామని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. అప్ప జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్ శంషాబాద్ మార్గంలో పూర్తిగా ఔటర్ రింగ్ రోడ్ పై ట్రాఫిక్ జామ్ అయినట్లు తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు వచ్చి ట్రాఫిక్ ని దారి మళ్ళించే ప్రయత్నిస్తున్నారు.

గుజరాత్‌లో బయటపడ్డవి 'భూమ్మీద సంచరించిన అతిపెద్ద పాము' అవశేషాలే!

- సుమారు 50 అడుగుల పొడవు, టన్ను బరువు ఉండొచ్చని శాస్త్రవేత్తల అంచనా - కోట్ల ఏళ్ల కిందట సంచరించిన టైటనోబోవా పాముకన్నా పెద్దది అయ్యుండొచ్చన్న పరిశోధకులు



గుజరాత్ లో 2005లో వెలికితీసిన ఓ పాము వెన్నెముక శిలాజం భూమ్మీద ఇప్పటివరకు జీవించిన అతిపెద్ద పాము అవశేషమని శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఆ పాము టీ రెక్స్ కన్నా పొడవైనదని తెలిపారు. ఐఐటీ రూర్కీకి చెందిన శాస్త్రవేత్తలు 2005లో గుర్తించిన పాము శిలాజంకి వాసుకి ఇండికస్ అని పేరుపెట్టారు. తాజాగా దాన్ని జెయింట్ స్నేక్ గా నిర్ధారించారు. వివిధ జాతులు ప్రత్యేకించి సరీసృపాల (రెప్టైల్స్) ఆవిర్భావం, పరిణామ ప్రక్రియలో భారత్ తో ఉన్న సంబంధం ఈ పరిశోధన తెలియజేస్తుందని చెప్పారు. పాము శిలాజానికి చెందిన 27 వెన్నెముక భాగాలను పరిశోధకులు గతంలో కనుగొన్నారు. వాటిలో కొన్ని ఎముకలు భారీ కొండ చిలువను పోలి ఉన్నాయి. అలాగే అవి విషపూరితం కానివి అయ్యుండచ్చని శాస్త్రవేత్తలు భావించారు. పాము పొడవు సుమారు 50 అడుగులు ఉండొచ్చని అంచనా వేశారు. అలాగే దాని బరువు సుమారు ఒక టన్ను అంటే ఏకంగా వెయ్యి కిలోలు ఉండొచ్చని లెక్కగట్టారు. ఆ పరిశోధనకు సంబంధించిన వివరాలు 'స్ప్రింగర్ నేచర్' లో సైంటిఫిక్ రిపోర్ట్స్ పేరిట గురువారం ప్రచురితం అయ్యాయి.("దాని భారీ ఆకారంబట్టి వాసుకి చాలా నెమ్మదిగా కులుతూ మాటు వేసి దాడి చేసే జీవి. అనకొండలు, కొండచిలువల్లా వాసుకి కూడా తన ఆహార జీవిని మెలితిప్పి ఊపిరాడకుండా చేసేదే. నాటి భౌగోళిక ఉష్ణోగ్రతలు ప్రస్తుతంకన్నా ఎక్కువగా ఉన్నప్పుడు ఈ పాము గుజరాత్ తీర ప్రాంతంలోని చిత్తడి నేలల్లో జీవించేది" అని ఈ పరిశోధనకు సారథ్యం వహించిన ప్రధాన రచయిత, ఐఐటీ రూర్కీ పోస్ట్ డాక్టోరల్ రీసెర్చర్ (పేలియెంటాలజీ) దెబాజిత్ దత్తా 'ద గార్డియన్'కు వివరించారు.హిందూ పురాణాల ప్రకారం నాగదేవతల రాజు అయిన వాసుకి పేరును ఈ పాము శిలాజానికి పెట్టారు. సుమారు ఆరు కోట్ల సంవత్సరాల కిందట ప్రస్తుత కొలంబియా ప్రాంతంలో టైటనోబోవా అనే భారీ పాము జీవించేది. అది సుమారు 43 అడుగుల పొడవుతో ఒక టన్నుకన్నా ఎక్కువ బరువు ఉండేదని శాస్త్రవేత్తల అంచనా. "వాసుకి వెన్నెముక శిలాజం టైటనోబోవాకన్నా కాస్త పెద్దగా ఉండటంతో ఈ పాము పొడవు టైటనోబోవా పొడవుతో పోల్చదగ్గది.

తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.

పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

ఉపాధి కూలీలను ఆదుకోవాలి

-కనీసం 400 వేతనం చెల్లించాలి

-సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గునిగంటి మోహన్

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్19: ఉపాధి హామీ కార్మికులకు కనీసం రోజుకు 400 రూపాయలు వేతనాలు పెంచాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గునిగంటి మోహన్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనాలు పెంచాలన్నారు. అంతే కాకుండా తాగునీరు ఏర్పాటు చేయాలని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో కూలీలు బతకడం కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కూలీలకు వేతనం పెరుగుతే కొనుగోలు శక్తి పెరిగి జీవనం సాఫీగా సాగుతుందన్నారు. తక్షణమే కూలీలకు 400 రూపాయలు కనీస వేతనాలు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మోహన్ డిమాండ్ చేశారు.

జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

తొలి అక్షరం/దంతాలపల్లి,ఏప్రిల్19: దంతాలపల్లి మండలం బొడ్లోడ గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఎండాకాలంలో దాహార్తిని తీర్చడం అనేది అభినందనీయమని జలగం నరేందర్ గౌడ్ అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు జన వికాస సంస్థ వారు చేయడమనేది ప్రజలకు దాహార్తిని అందించటం అనేది చాలా గౌరవంగా ఉందని చెప్పడం జరిగింది. ఈ చలవేంద్ర దాతలు జలగం నరేందర్ గౌడ్,కారం వెంకన్న,సహృదయంతో ముందుకొచ్చిననందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జన వికాస సంస్థకోఆర్డినేటర్ శైలజ, శోభారాణి,శ్రీకాంత్,గ్రామ పెద్దలు,కారం వెంకన్న,పూర్ణం, పద్మ,రవి,ప్రకాష్,అక్కర రమా,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుల మృతి

తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్19: తిరుమలాయపాలెం మండల పరిధిలోని కల్లు గీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన మల్లారపు వెంకన్న 65 సంవత్సరాలు రోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం చంద్రు తండా సమీపంలో తాటి చెట్టు పై కల్లుగీత గీయుచుండగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న బావిలో ప్రమాదవశాత్తు కింద పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు మృతునికి కుమారుడు కుమార్తె భార్య కలదు మృతిని కుమారుడు ఫిర్యాదు మేరకు తిరుమలాయపాలెం ఎస్సై గిరిధర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

తొలి అక్షరం,చెన్నారావుపేట,ఏప్రిల్19: చెన్నరావుపేట మండల సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి,శారద రెడ్డి దంపతుల కుమారుడు రాహుల్ రెడ్డి,సుచిత రెడ్డి ల వివాహ వేడుకకు బిఆర్ఎస్ నేత,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చెన్నరావుపేట మండల నాయకులు, క్లస్టర్ భాద్యులు తదితరులు పాల్గొన్నారు.

మానుకోట కాంగ్రెస్ పార్టీకి కంచుకోటకోట

తొలి అక్షరం/బయ్యారం,ఏప్రిల్19: కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య నాయకత్వంలో కాచినపల్లి గ్రామపంచాయతీ నుండి రాహుల్ గాంధీ సోనియమ్మ దీవెనతో ఆయన ప్రధానమంత్రి కావాలంటే మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరుపున గౌరవనీయులు మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ను గెలిపించుకోవాలని అన్నారు. శుక్రవారం నామినేషన్ నామినేషన్ దాఖలు పోరిక బలరాం నాయక్. ఇట్టి నామినేషన్ కి ముఖ్యఅతిథిగా గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనంతరం జరిగే భారీ బహిరంగ సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్షిక రాజు, ధారావత్ శీను,పస్తం రవి,కొట్టెం నారాయణ,పాయం ముత్యాలు,కోటెం శ్రీరాములు,గూగుల్ సోమల నాయక్,భూక్య రమేష్,తాటి భద్రయ్య,కోటెం రాంబాబు,మనోహర్,పాయం రమేష్,గోగ్గల తిరుమల రావు,ఇరుప శ్రీధర్,ఇరప మహేష్,తాతారావు శీను పాల్గొనడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కదం తొక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు

-సభకు బయలుదేరిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సురబోయిన ఉప్పలయ్య

-బలరాం నాయక్ గెలుపు కోసం మహబూబాబాద్ కి కదం తొక్కిన యువత



తొలి అక్షరం/మరిపెడ,ఏప్రిల్19: మరిపెడ మండలం గుండేపూడి గ్రామంలో భారీ సంఖ్యలో మహబూబాబాద్ కి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నేడు మహబూబాబాద్ లో జరగబోయే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీకి భారీ సంఖ్యలో డోర్నకల్ నియోజకవర్గం నుంచి కాకుండా మహబూబాబాద్ లో ఉన్న అన్ని గ్రామాల నుంచి ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో సభకి హాజరవుతున్నారు. ముఖ్యంగా ఈ జన జాతర సభకి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. కాంగ్రెస్ పార్టీ 14 ఎంపీలు గెలుస్తుంది అనే ధీమాతో ఉన్న కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కు రేవంత్ రెడ్డి ఏం చెప్తాడో వినాలి అని అత్యుత్సాహంతో ప్రతి ఒక్కరు మీటింగ్ కి తరలి వెళు న్నారు. ఈసారి పోరిక బలరాం నాయక్ గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు పార్టీ నాయకులు పనిచేస్తున్నారు. ఊహించని విధంగా భారీ మెజారిటీతో గెలుస్తున్నారు అనే ఊహగానాలు కూడా వినిపిస్తున్నాయి ఈ తరుణంలో గుండెపుడి గ్రామం నుంచి యువత నాయకులు సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు సురబోయిన ఉప్పలయ్య,రేఖ,శ్రీను,కళింగారెడ్డి,రేఖ, సాయిలు,పులుసు మల్లేష్,యూత్ అధ్యక్షుడు రేఖ నరేష్,వైస్ ప్రెసిడెంట్ రేఖ,ప్రవీణ్,పులుసు రాజు, యకస్వామి,యాకేష్ లింగస్వామి అశోక్ వెంకటేష్ రేణు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మానుకోటలో భారీ బహిరంగ సభ

-జాటోత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో మరిపెడ 221వ వార్డు నుండి

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు భారీగా జన సమీకరణ

తొలి అక్షరం/మానుకోట,ఏప్రిల్19: మానుకోట జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రం 221వ వార్డునుండీ భారీ జన సమీకరణతో మానుకోటలో జరిగే భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి ఇచ్చే అమూల్యమైన సందేశాన్ని వినేందుకు కాంగ్రెస్ మండల నాయకులు జాటోత్ సురేష్ నాయక్,రెంటాల యాకయ్య ఆధ్వర్యంలో బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సంధర్భంగా జాటోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ....రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారని అన్నారు. ఇవ్వాళ జరుగబోయే భారీ బహిరంగ సభకు బయలు దేరిన ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సభలు అంటేనే ప్రజలు తండోప తండాలుగా వచ్చి రేవంత్ రెడ్డి చేసిన చేయబోయే అభివృద్ధి ఆయన చెప్పే మాటల్లో వినేందుకు ప్రజలు సభకు భారీగా బయలు దేరి వస్తున్నారన్నారు. అలాగే మా వంతు కృషిగా ఎమ్మెల్యే గెలుపులో ప్రధాన పాత్ర పోషించినామని,ఎంపీ విజయంలో కూడా శక్తివంచన లేకుండా పార్టీ విజయం కొరకు శ్రమిస్తామని,ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేస్తది,చేసేదే చెప్పుతదని ప్రజలు నమ్ముతున్నారని,జనాల నాడిని బట్టి చూస్తే ఎంపీ బలరాం నాయక్ సునాయాసంగా గెలుపొందుతారని అన్నారు. అలాగే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 ఎంపీ స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో వాంకుడోత్ వీరన్న,వినోద, శాంతయ్య,పార్టీ అభిమానులు,సభకు హాజరయ్యే ప్రజలు తదితరులు ఉన్నారు.

శిధిలావస్థకు చేరిన అంగన్వాడి

-పసి పిల్లల ప్రాణాలతో చెలగాటం

తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్19: తిరుమలాయపాలెం మండల పరిధిలో గోల్ తండా గ్రామం లో అంగన్వాడీ కేంద్రం లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. సంబంధిత శాఖ అధికారుల లోపం వల్ల అంగన్వాడి కేంద్రాలు కుంటూపడుతున్నాయి అంగన్వాడి కేంద్రంలో పిల్లలు, గర్భిణీలు,బాలింతలకు,పౌష్టక ఆహారం అందించడం కోసం 20 సంవత్సరాల క్రితం నిర్మించిన,అంగన్వాడీ కేంద్రంలో, ప్రస్తుతం 30 మంది పిల్లలు,గర్భిణీ బాలింతలు ఏడుగురు ఉన్నారు. విద్య బుద్ధులు,పౌష్టక ఆహారం, అందిస్తుండగా భవనం శిధిలావస్థకు చేరి పిల్లలు, గర్భిణీ స్త్రీలు, సిబ్బంది పై ఎప్పుడు కూలి పడుతుందోనని,గ్రామ ప్రజలు,తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఈ భవనం పెచ్చులు ఊడిపడి పలుమార్లు విద్యార్థులు గాయపడిన సంఘటనలు ఉన్నాయని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. భారీ ప్రమాదం చోటు చేసుకోకముందే శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ భవనాన్ని కూల్చి వేసి నూతన భవనాన్ని నిర్మించాలని,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్థులు కోరుతున్నారు.

జన జాతర మహబుబబాద్ కి తరలిన కోనాపురం కాంగ్రెస్ శ్రేణులు

తొలి అక్షరం/చెన్నారావుపేట,ఏప్రిల్19: చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెపు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ రోజు మహబూబాబాద్ లో చేపట్టిన జన జాతర సభకు బయల్దేరి వెళ్లారు..నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్తి బలరాం నాయక్ కి మద్దతుగా ఈరోజు కాంగ్రెస్ శ్రేణులు జన జాతర సభ కి బయల్దేరి వెళ్లారు..ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎక్స్ ఎన్ పి టి సి గుటుకుల సంపత్ కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కీసరి రమేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోనాల యాకయ్య కర్రే రమేష్ అన్న బోయిన నాగరాజు కీసరి బాబు మడత రవి ఆవుల మల్లయ్య కుండే రవి మురారి పవన్ దొంతి మధుకర్ రెడ్డి డాకా రాజు అనుముల రాజకుమార్ గుజ్జుల బతకయ్య కళ్లెపు కుమారస్వామి వెల్ది రఘు తదితరులు బయల్దేరి సభకు హాజరైనారు

సభకు బయలుదేరిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

-వేలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు సీఎం మీటింగ్ హాజరు

తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్19: మండలం కేంద్రంతోపాటు గ్రామంలో భారీ సంఖ్యలో మహబూబాద్ కి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం మహబూబాబాద్ లో జరగబోయే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీకి భారీ సంఖ్యలో డోర్నకల్ నియోజకవర్గం నుంచి ఉన్న అన్ని గ్రామాల నుంచి ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో సభకి హాజరవుతున్నారు. ముఖ్యంగా ఈ జన జాతర సభకి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు కాంగ్రెస్ పార్టీ 14 ఎంపీలు గెలుస్తుంది అనే ధీమాతో ఉన్న కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కు రేవంత్ రెడ్డి ఏం చెప్తాడో వినాలి అని అత్యుత్సాహంతో ప్రతి ఒక్కరు మీటింగ్ కి తరలి వెళ్తున్నారు ఈసారి పోరిక బలరాం నాయక్ గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు పార్టీ నాయకులు పనిచేస్తున్నారు ఊహించని విధంగా భారీ మూడు లక్షల మెజారిటీతో గెలుస్తున్నారు అనే ఊహగానాలు కూడా వినిపిస్తున్నాయి ఈ తరుణంలో మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాల నుంచి నుంచి యువత మహిళలు. నాయకులు సభకు బయలుదేరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి. బొబ్బ సోమిరెడ్డి. మండల అధ్యక్షులు జి రమేష్. గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ మండల ప్రధాన కార్యదర్శి ఎరనాగి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దసురు. నాయకులు అల్వాల శ్రీనివాస్. పెన్నో రవీందర్ రెడ్డి. పి ఎ సి ఎస్ డైరెక్టర్ పోలపల్లి రజినీకాంత్ అల్వాల యాకయ్య. మండల యూత్ ప్రధాన కార్యదర్శి సతీష్. కాషాయకయ్య. పొన్నం శ్రీకాంత్. ఎండి మహబూబ్ ఖాన్. ఎండి ఇమ్రాన్. బిసి సెల్ అధ్యక్షులు వెంకన్న. తోపాటుతదితరులు పాల్గొన్నారు

వలస పోలేక...పల్లెలో బ్రతకలేక

-కనుమరుగవుతున్న కులవృత్తులు

-దరిద్రాన్ని చదివి చూస్తున్న వృత్తిదారులు

-విజ్ఞానం పోకడలో కొట్టుమిట్టాడుతున్న జనాలు

-ఎక్కడ చూసినా రెడీమేడ్స్ ప్రభావం

-చేతి వృత్తులకు చెందినవారు నేడు కటిక దరిద్రాన్ని చవిచూస్తున్నారు

తొలి అక్షరం/ఇనుగుర్తి,ఏప్రిల్19:అంతా గందరగోళంతో నడుస్తున్న నేటి విజ్ఞాన సమాజంలో కొట్టుమిట్టాడుతున్న జనాలు కొన్ని సంప్రదాయాలను పక్కన పెట్టేస్తున్నారుఅందులో ముఖ్యంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన కులవృత్తులు రోజురోజుకు కనుమరుగవుతున్న వైనం. తాతల నుండి వస్తున్న కులవృత్తులో మానుకోలేక ఎటు వెళ్లలేక కొందరి జీవనం అగమ గోచరంగా తయారైంది.''కులవృత్తికి సాటి రాదు గువ్వల చెన్న'' అనే ఒకప్పుడు సామెత ఉండేది ప్రస్తుతం ఆ సామెతలకు అర్థాలే మారిపోయాయి నమ్ముకుంటే పట్టెడు అన్నం కూడా దొరకదన్న నగ్నసత్యం తీయించుకోలేక భార్య పిల్లలతో వలస పోలేక పల్లెల్లో బ్రతక లేక స్వర్ణకారులు,కుమ్మరి,కమ్మరి, మేదరి,రజక,పద్మశాలి, ఎరుకలి తదితర వృత్తులకు చెందినవారు నేడు కటిక దరిద్రాన్ని చవిచూస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే కులవృత్తులు కాస్త విజ్ఞాన పకోడాలతో కొట్టుకుపోయే ప్రమాదం ఉందన్నది పెద్ద చెప్తున్నా మాట. కూటికోసం కోటి విద్యలు అన్నట్లు కడుపు నింపుకోవడానికి నేటి కాలం పుష్కలమైన మార్గాలు ఉన్నాయి. అయితే కులవృత్తులు చెందిన కుటుంబాలు రెక్కలు ముక్కలు చేసి కష్టపడిన పిడికెడు అన్నం దొరకడం లేదు. జిల్లా నలుమూలల ఈ కుల వృత్తులు ఇప్పటికే వంశపారపారంగా వృత్తుల్లో కొనసాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు అవసరాలకు దృష్ట్యా వృత్తిని వదులుకోలేక ఈ వృత్తిపై ఆధారపడి జీవన సాగిస్తున్నారు నాటు బళ్ళు తయారు చేసి వడ్రంగులు పరిస్థితి మరియు దయనీయంగా మారింది. పండు చక్రాలు ఎన్ని చేసినా తమ బతుకు చక్రాల ముందుకు నడవక జీవితాన్ని దారిద్రంతో గడుతున్నామని అంటున్నారు. వీరిలో కొంతమంది మాత్రమే నాటు బళ్ళు తయారీలో నైపుణ్యం ఉన్నవారే వీరు రెక్కలు ముక్కలు చేసుకున్నా పూట గడవడం కష్టం కష్టతరం అవుతుంది. వీరు నాటు బళ్ళు నాగళ్ళు తదితర వస్తువులు తయారు చేస్తూ వ్యవసాయానికి పనికివచ్చే పరికరాలు తయారు చేస్తున్నారు. నాటుగొల్ల టయానికి ఐదు నెలల సమయం ఉంటుందని మిగిలిన సమయంలో వ్యవసాయ కూలీలుగా వెళ్లి జీవన సాగిస్తున్నామనితెలిపారు. మరికొంతమంది భవన నిర్మాణం కర్ర పనికి వెళుతున్న బోర్వులు పారలు కొడవళ్ళు వంటి వస్తువులు తయారు చేస్తున్నారు. చేసిన తర్వాత వాటినిఆవేదన చెందుతున్నారు. పల్లెల్లోనికి గ్రామాల్లో ఈ కులవృత్తులు చేసుకునే జీవన యానం చేస్తున్న నాయి బ్రాహ్మణుల తో పాటు పలు కులవృత్తులు కనుమ అయ్యేట్లు పడుతున్నాయి. ప్రస్తుతం ఎంత విజ్ఞానం అభివృద్ధి చెందుతున్న పూర్వకాలం నుండి వస్తున్న కులవృత్తులు ఇలా కనుమరుగవుతున్నాయి. బాధాకరమని పెద్దలు పాతతరంవారే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కుల వృత్తులకు మళ్ళీ ప్రజల్లో ఆదరణ లభించే చర్యలు చేపట్టాలని వారు అభిప్రాయపడుతున్నారు. అలాగే ప్రభుత్వంరుణం సంవత్సరానికి ఎంతో కొంత ఇస్తున్నప్పటికీ అవి సరిపోవటం లేదని బ్యాంకులోని రుణాలు ఇప్పించాలని ఆ కుల వృత్తుల అంటున్నారు.

ముదిరాజులను చిన్నచూపు చూడడం సరైనది కాదు

-బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్లా రామకృష్ణ

తొలి అక్షరం /దంతాలపల్లి,ఏప్రిల్19:దంతాలపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్లా రామకృష్ణ మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ముదిరాజుల ఓట్లు ఒక లక్ష 60000 వరకు ఉన్నవి కానీ మహబుబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం లో జరిగిన సీఎం సమావేశంలో ఒక్క ముదిరాజు కూడా వేదికపై అవకాశం కల్పించకపోవడం సోచనీయమని టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్ల రామకృష్ణ ముదిరాజ్ అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సమావేశంలో ముదిరాజు బిడ్డలు ఒక్కరు కూడా వేదిక పైకి పిలవక పోవడం దారుణం. రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న ముదురాజులకు ప్రాధాన్యత కల్పిస్తానని ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెపుతుండగా మహబూబాబాద్ జిల్లాలో మాత్రం ముదిరాజులను పట్టించుకోకపోవడం శోచనీయం, శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో గతంలో ఎప్పుడు ఏ పార్టీలో పనిచేయని జర్నలిస్టుగా ఉన్న గొడుగు శ్రీనివాస్ ముదిరాజు చేరడం జరిగింది. అలాగే మహబూబాద్ గ్రామపంచాయతీలో వార్డు సభ్యులుగా పనిచేసి జిల్లాలోని ముదిరాజుల కోసం పనిచేస్తున్న మహబుబుబాబాద్ జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ కాటా బాస్కర్ కూడా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు నియోజకవర్గంలో 1,60,000 ఓట్లు ముదిరాజులవి ఉన్నవి. లక్ష అరవై వేల ఓట్లు ముదిరాజుల ఉన్నా కూడా ఒక్కరిని కూడా ముఖ్యమంత్రి సమావేశపు వేదిక పైకి పిలవక పోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాన్నారు. ముఖ్యమంత్రి సమావేశాల్లోనే ప్రాధాన్యత ఇవ్వని ముదిరాజులకు మరి ఏ విధంగా న్యాయం ముఖ్యమంత్రి చేస్తారని నేను ప్రశ్నిస్తున్నానారు. మహబూబాబాద్ జిల్లా పరిధిలోని డోర్నకల్, మహబూబాబాద్, పాలకుర్తి, ఇల్లెందు, ములుగు నియోజకవర్గాల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శాసనసభ ఎన్నికల్లో గొడుగు శ్రీనివాస్ ముదిరాజు తో పాటు కాటా భాస్కర్ ముదిరాజు తీవ్రంగా పనిచేసిన విషయాన్ని ఒకసారి గుర్తు చేస్తున్నాన్నారు. మేము చెప్పినప్పటికీ కూడా వారు శాసన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పనిచేసిన విజయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించవలసిన అవసరం ఉంది. మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాల్లో 170 మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు ఉండగా 16000 మంది సభ్యులు ప్రత్యక్షంగా మత్స్య వృత్తిపై పై ఆధారపడి జీవిస్తున్నారు వీరి అభ్యున్నతి కోసం నిత్యం ముదిరాజ్ మహాసభ ముందుకు సాగుతున్న విషయాన్ని ఒక్కసారి జిల్లా కాంగ్రెస్ పార్టీ గమనించవలసిన అవసరం ఉంది. శాసనసభ ఎన్నికల ముందు ఈ జిల్లాలోని శాసనసభ్యుల గెలుపు కోసం నిత్యం అహర్నిశ్యం పనిచేసి రాజ్యంలో సమావేశంలో పాల్గొన్న నాయకులను కూడా కాంగ్రెస్ పార్టీ పట్టించకపోవడం విచారకరం. మహబూబాద్ పార్లమెంటు పరిధిలోని మహబూబా నియోజకవర్గంలో 26,300 డోర్నకల్ నియోజకవర్గంలో 28,500 నర్సంపేట నియోజకవర్గంలో 2400 ఇల్లందు నియోజకవర్గంలో 17000 పినపాక నియోజకవర్గం లో 16,000 భద్రాచలం నియోజకవర్గం లో 15 వేల ఓట్లు ముదురాజుల ఓట్లు ఉన్నవి పట్టించుకోకపోవడం విచారకరణం గాన ముదిరాజ్ మాహా జిల్లా కార్యదర్శిగా ముఖ్యమంత్రి సమావేశంలో ముదిరాజులకు ప్రాధాన్యత కల్పించకపోవడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నాను అంటే ముదిరాజులు ఓటు బ్యాంకుగా మాత్రమే మీకు ఉపయోగపడాలి తప్ప మా నాయకులు మీకు అవసరం లేదా మహబూబాద్ జిల్లాలోని నియోజకవర్గాలలో ఎమ్మెల్యేల గెలుపు కోసం మాత్రం ముదిరాజుల ఓట్లు కావాలి. రేపు జరిగే పార్లమెంటు ఎన్నికల్లో పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గెలిచి ఎందుకు ముదురాజుల ఓట్లు కావాలి కానీ ముఖ్యమంత్రి వచ్చిన వేదికపై మాత్రం ముదిరాజులకు పిలువు ఉండదు, పట్టించుకోవడం జరగదు కించపరచడం జరుగుతుంది ఓట్లు మావి సీట్లు మీవా ముఖ్యమంత్రి వచ్చే వేదిక పైకి మాత్రం మా నాయకులు వద్దు... కానీ మా ఓట్ల మాత్రం మీకు వేయాలి ఇది మీ పరిస్థితి పార్లమెంటు నియోజకవర్గంలోని ముదిరాజ్ బంధువులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను ఈ ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేస్తూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ముదిరాజులకు గౌరవం ఇచ్చే వారికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నా. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తమ పద్ధతి మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పేమెంట్ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో ముదిరాజులకు జరిగిన అన్యాయంపై దంతాలపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో శుక్రవారం సమావేశం పెట్టి తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

మరిపెడ తొమ్మిదో వార్డు నుండి జనజాతర సభకు తరలివెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

-మానుకోటలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

-జిల్లా కాంగ్రెస్ నాయకుడు శ్రీపాల్ రెడ్డి

తొలి అక్షరం/మానుకోట,ఏప్రిల్19:మానుకోట పార్లమెంటు స్థానంలో మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్ గెలుపు ఖాయమని జిల్లా కాంగ్రెస్ నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం మానుకోట జనజాతర సభకు మరిపెడ నుండి భారీగా కాంగ్రెస్ శ్రేణులు,ప్రజలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పట్టణ 9 వ వార్డు కౌన్సిలర్ ప్రగతి శ్రీపాల్ రెడ్డితో కలసి ఆయన మాట్లాడారు.రాబోవు ఎంపీ ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడనుందని ఆశాభావం వ్యక్తంచేశారు.మానుకోటలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ మరోమారు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆరు హామీల ఫలాలను గడపగడపకు చేరవేస్తుందని,ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని తెలిపారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ నేతృత్వంలో నియోజకవర్గంలో 70 వేల మెజార్టీ కాంగ్రెస్ పార్టీకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.కాగా,పదమూడవ వార్డు లో ముదిరెడ్డి లక్ష్మరెడ్డి,పద్నాలుగో వార్డులో జాటోతు సురేష్,పన్నెండో వార్డులో బాషిపంగు రవికాంత్ నేతృత్వంలో భారీగా కాంగ్రెస్ శ్రేణులు,సానుభూతిపరులు మానుకోట సభకు తరలి వెళ్లారు.జన జాతర సభకు తరలివెళ్లిన వారిలో నాయకులు కారంపూడి ఉపేందర్,అలువాల ఉపేందర్ ప్రజాపతి,దూగుంట్ల వెంకన్న,ముదిరెడ్డి నరేష్ రెడ్డి,మహేష్,గుండగానీ వేణు,కుడితి వెంకటరెడ్డి,గుండగాని వెంకన్న,దేవరశెట్టి వెంకన్న,రెంటాల యాకయ్య,బుదారపు శ్రీను తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నేత కస్నాకు నివాళులర్పించి వీడ్కోలు పలికిన కాంగ్రెస్ శ్రేణులు

తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్19: మండల పరిధిలోని రమణ తండ్రి కు చెందిన కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ కస్నా గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న గురువారం ఆయన స్వగృహంలో మృతి చెందారు మృతి వార్త తెలుసుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ సహాయం అరవింద రెడ్డి రమణ రమణ తండా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోత్ వీరన్న మృతుని భౌతికయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు

పదవి విరమణ తీసుకున్న ప్రిన్సిపాల్ కావేటి కృష్ణకుమార్

తొలి అక్షరం/మానుకోట,ఏప్రిల్19:ఎందరో పిల్లల జీవితాల్లో చదువుతో వెలుగు నింపిన తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కావేటి కృష్ణ కుమార్ పదవి విరమణ తీసుకున్నారు.ఈ సందర్భంగా మరిపెడ ప్రెస్ క్లబ్ ఉప అధ్యక్షులు రేఖ అశోక్,కారంపూడి వెంకటేశ్వర్లు,ముదవత్ రవి పదవి విరమణ తీసుకుంటున్న కావేటి కృష్ణ కుమార్ కు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు.కళాశాల ఆవరణంలో ఉపాధ్యాయులు,విద్యార్థుల సమక్షంలో ఘనంగా పదవి విరమణ తీసుకున్నారు.తోటి ఉపాధ్యాయులు,చిరకాల స్నేహితులు,పూర్వ విద్యార్థులు,అభిమానులు సన్మానం చేశారు.ప్రిన్సిపాల్ కావేటి కృష్ణ కుమార్:చేపట్టిన ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సక్రమంగా నిర్వహించానని ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపానని,ఈ రోజు పదవి విరమణ తీసుకుంటే పిల్లల నుండి దూరం అవుతూన అనే బాధ ఎక్కువగా ఉందన్నారు.ప్రతి విద్యార్థులు శ్రద్ధగా చదువుకోని,క్రమశిక్షణతో ఎదగాలని,ఉన్నత స్థాయి శిఖరాలకు చేరుకోవాలన్నారు.

జన జాతరకు బయలుదేరిన కాంగ్రెసు నేతలు...

తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్19:మానుకోట జనజాతరకు కాంగ్రెస్స్ పార్టీ నేతలు భారీగా తరలి వెళ్ళారు.శుక్రవారం మహబూబాబాద్ లో జరిగిన కాంగ్రెస్స్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి పొరింక బలరాం నాయక్ గెలుపుకోసం మానుకోట జన జాతరకు బహిరంగ సభ కు కాంగ్రెసు నేతలు మండలం నుండి భారీగాతరలివెళ్ళారు.రాష్ట్రముఖ్యమంత్రి ఎనుమముల రేవంత్ రెడ్డి హాజరయ్యే సభకు కాంగ్రెస్స్ పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మండలంలోని ప్రతి గ్రామం నుండి తరలి వెళ్ళారు.మండల కేంద్రము నుండి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల యాదవ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్ రత్నపురపు యాకయ్య నాయకులు రాస వెంకట్ రెడ్డి, జిలుకర యాలద్రి,బత్తిని పార్థ సారధి, బండ పల్లి కృష్ణ కత్తుల రాములు, యా కయ్య ,బెల్లి నర్సయ్య ఆవుల వెంకన్న,రేసు వెంకన్న ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

జన జాతరకు తరలి వెళ్లిన ఖాదర్ పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

తొలి అక్షరం/చెన్నారావుపేట,ఏప్రిల్19:మండల కేంద్రంలోని ఖాదర్ పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబాబాద్ లో జరిగే కాంగ్రెస్ జన జాతర కు భారీగా కార్యకర్తలు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూస సుదర్శన్ పటేల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడమహేందర్,కూసవెంకట్రెడ్డి ,ఉప్పుల దేవేందర్ నిలుగొండ సూరయ్య ,చాపల మధు పెండ్లి రాజేందర్ మేడిద అశోక్ ,పెండ్లి అయిలయ్య , గూడ రవి కూస రాజకుమార్ , అరిగెల రాజేష్, అరిగల రాజకుమార్ ,చెట్టి రవి, నాగేల్లి సూరయ్య ,ఎలుగాల ఐలయ్య లతోపాటు50 మంది కి పైగా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

తొలి అక్షరం/ పినపాక, ఏప్రిల్ 19:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలోని ఐటీసీ సత్యనారాయణ స్వామి ఫంక్షన్ హాల్ నందు దాసరి విజయ్ కుమార్ వెడ్స్ స్వప్న ల వివాహ వేడుకకు బూర్గంపాడు మండల జడ్పిటిసి శ్రీమతి కామిరెడ్డి శ్రీలత హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సారపాక బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చుక్కపల్లి బాలాజీ, పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచందర్ రావు, బిఆర్ఎస్ పార్టీ టౌన్ యువజన విభాగం అధ్యక్షుడు సోము లక్ష్మీ చైతన్య రెడ్డి, యూత్ నాయకులు పంగి సురేష్, వారి బంధుమిత్రులు మరియు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

మహబూబాబాద్ పార్లమెంట్ ఆధార్ పార్టీ అభ్యర్థి గా జాటోతు రఘువర్మ నాయక్ నామినేషన్

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,ఏప్రిల్19:మండల కేంద్రంలోని ముదిగొండ గ్రామానికి చెందిన జాటోత్ రఘువర్మ నాయక్ అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రి ఫార్మ్ పార్టీ (ఆధార్ పార్టీ) అభ్యర్థిగా సెట్-1 నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ (ఐఏఎస్)కి అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగాఆధార్ పార్టీ వరంగల్ లోక్ సభ ఎన్నికల అధ్యక్షుడు గట్ల యూగందర్ గౌడ్ధరవత్ నితిన్ జాటోతు శ్రీకాంత్ అఖిల్ రాజ్ కుమార్ రాజేష్ వంశీ నవీన్ పాల్గొన్నారు

దొంగిలించిన సొమ్మును రికవరీ చేసిన చెన్నారావుపేట పోలీసులు అభినందించిన నెక్కొండ సిఐ చంద్రమోహన్.

తొలి అక్షరం/చెన్నారావుపేట,ఏప్రిల్19:మండల కేంద్రంలోని ఈనెల15 తారీఖున చెన్నరావుపేట గ్రామంలో మల్లికంబ ఇంట్లో చోరీ జరగగా ఇంట్లో బీరువా లో దాచుకున్న అర్ధలం కమ్మలు, అర్ధలం పుస్తే మట్టెలు , 20 తులాల వెండి పట్టీలు, 10 తులాల కడియాలు మరియు ఇంట్లో ఉన్న 50 కేజీ ల బియ్యం (25కేజీ ల బస్తాలు 2) దొంగలించబడ్డాయి.ఇట్టి కేసు లో దొంగ నీ శుక్రవారం నాడు పట్టుకొని రిమాండ్ కి తరలించడం జరిగింది.ఇట్టి దొంగ దుగ్గొండి మండలం చలపర్తి గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద నుండి పోయిన వస్తువులన్నీ రికవరీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం నాడు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెక్కొండ సి ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ వేసవికాలం అయినందున దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విలువైన వస్తువులను లాకర్లో దాచుకోవాలని సూచించడం జరిగింది.ఇంట్లో ఎవరూ లేని సమయంలో విలువైన వస్తువులు డబ్బులు ఇంట్లో లేకుండా చూసుకోవాలని కోరడం జరిగింది.ఈ కేసును చేదించడంలో ప్రతిభ కనబరిచిన చెన్నారావుపేట ఎస్సై అరుణ్ కుమార్ ను కానిస్టేబుల్ కత్తి సురేష్ మరియు ఐడి అనాలాసిస్ట్ సల్మాన్ ను అభినందించడం జరిగింది.

ఉత్తరప్రదేశ్ ఎన్నికల బరిలో తెలంగాణ ఆడపడుచు..!

గతంలో సినీనటి జయప్రద సమాజ్ వాది పార్టీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. దాదాపు దశాబ్దం పైగా జయప్రద ఉత్తర ప్రదేశ్ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు. ఇక్కడ నుంచి బీజేపీ అభ్యర్థిగా మాజీ మంత్రి కృపాశంకర్ సింగ్, సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి బాబు సింగ్ కుష్వాహా బరిలోకి దిగారు. దీంతో పోరు రసవత్తరంగా మారింది.

ఒకప్పుడు రాజకీయాలంటేనే పురుషుల ఆదిపత్యం ఉండేది. కానీ ఇప్పుడు మహిళలు.. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారు. ముఖ్యంగా రాజకీయాల్లో కూడా నారీ శక్తిని చాటుతున్నారు. తెలుగింటి ఆడపడుచులు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఉత్తర భారత దేశంలోని ఎన్నికల్లో కూడా పోటీపడుతున్నారు. గతంలో సినీ నటి జయప్రద ఉత్తరప్రదేశ్ నుంచి ఎంపీగా గెలిచి రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. తాజాగా తెలంగాణ ఆడపడుచు కూడా ఉత్తరప్రదేశ్ నుంచి ఎంపీగా ఎన్నికల బరిలో ఉన్నారు. ఉత్తరప్రదేశ్ నుంచి పోటీ చేస్తున్న తెలంగాణ పడుచు ఎవరో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.దేశవ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో పురుషులతో పాటు మహిళలు కూడా బరిలో ఉన్నారు. ఎన్నికల్లో తమ అదృష్టాన్ని మహిళలు పరీక్షించుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాకు చెందిన తెలంగాణ ఆడపడుచు ఉత్తర ప్రదేశ్ నుంచి ఎంపీ ఎన్నికల బరిలో నిలిచారు. యూపీలోని జౌన్‌పుర్ లోక్‌సభ స్థానం నుంచి శ్రీకళారెడ్డి పోటీ చేస్తున్నారు. ఆమెకు బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తరపున ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నారు. తెలంగాణ ఆడపడుచు అయిన శ్రీ కళా రెడ్డి మెట్టినింటి నుంచి పలమట్టి ఎన్నికల బరిలో ఉన్నారు.సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కీసర జితేందర్ రెడ్డి కుమార్తె శ్రీ కళా రెడ్డి. 1972 లో హుజూర్ నగర్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా కీసర జితేందర్ రెడ్డి గెలిచారు. చెన్నైలోనీ నిప్పు బ్యాటరీ ఇండస్ట్రీస్ అధినేత జితేందర్ రెడ్డి. శ్రీకళా రెడ్డి అమెరికాలో ఆర్కిటెక్చర్ ఇంటీరియర్ డిజైనింగ్ కోర్సు చేశారు. రాజకీయ కుటుంబ నేపథ్యం కలిగిన శ్రీ కళా రెడ్డికి సామాజిక సేవా రాజకీయాలపై ఆసక్తి ఉండేది. దీంతో 2004లో టిడిపిలో చేరి కోదాడ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. ఆ తర్వాత బిజెపి, వైఎస్ఆర్సిపి నుంచి కూడా టికెట్ ఆశించారు. పలు రాష్ట్రాల్లో ఇంటీరియర్ డిజైనింగ్, ఆర్కిటెక్చర్ రంగాల్లో వ్యాపారాలు చేసిన శ్రీకళా రెడ్డి 2017లో యూపీకి చెందిన ధనుంజయ్ సింగ్ ను వివాహమాడారు. జౌన్‌పుర్ మాజీ ఎంపీగా, బీఎస్పీ అధినేత్రి మాయావతికి సన్నిహితుడిగా ధనంజయ్ సింగ్ కు పేరుంది. ఆయనకు కొన్ని కేసుల్లో నిందితుడిగా శిక్ష పడింది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ధనుంజయ్ సింగ్ కు కోర్టు కేసులు అడ్డంకిగా మారాయి. దీంతో జౌన్ పుర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా శ్రీకళారెడ్డి 2022లో గెలుపొందారు.ప్రస్తుతం జౌన్ పూర్ సిట్టింగ్ ఎంపీగా బీఎస్పీ కి చెందిన శ్యామ్ సింగ్ యాదవ్ ఉన్నారు. అయితే జౌన్ పూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ధనుంజయ్ సింగ్ కుటుంబానికి గట్టిపట్టు ఉంది. దీంతో మాయావతి సిట్టింగ్ ఎంపీ శ్యామ్ సింగ్ యాదవ్ ను కాదని ధనుంజయ్ సింగ్ భార్య అయిన శ్రీకళారెడ్డికి టికెట్ ఇచ్చింది. శ్రీకళారెడ్డి పుట్టిళ్లు తెలంగాణ అయినా.. మెట్టినిల్లు యూపీ నుంచి శ్రీకళారెడ్డి పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిచారు.. గతంలో సినీనటి జయప్రద సమాజ్ వాది పార్టీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. దాదాపు దశాబ్దం పైగా జయప్రద ఉత్తర ప్రదేశ్ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు. ఇక్కడ నుంచి బీజేపీ అభ్యర్థిగా మాజీ మంత్రి కృపాశంకర్ సింగ్, సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి బాబు సింగ్ కుష్వాహా బరిలోకి దిగారు. దీంతో పోరు రసవత్తరంగా మారింది. మెట్టింటి నుంచి ఎన్నికల బరిలో ఉన్న తాను జౌన్ పూర్ నుంచి ఎంపీగా విజయం సాధిస్తానని శ్రీకళా రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ నుంచి ప్రజా ప్రతినిధిగా ఎన్నికయ్యే అవకాశం దక్కనప్పటికీ.. మెట్టింటి నుంచి ప్రజాసేవ చేస్తున్నానని ఆమె చెప్పారు.

హడ్మా టార్గెట్‌గా ఊరు దిగ్బంధం చత్తీస్‌గఢ్‌లో సంయుక్త బృందం ఆపరేషన్

రాయ్‌పూర్ : చత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పువర్తి గ్రామంలో పోలీసు బలగాల ప్రత్యేక క్యాంపు ఏర్పాటు అయింది. అత్యంత కరడుగట్టిన నక్సలైట్ నేత హిడ్మా స్వస్థలం పువర్తి గ్రామం. ఇక్కడ ఆయన దళం కదలికల గురించి సమాచారం అందడంతో చత్తీస్‌గఢ్ పోలీసు బెటాలియన్లు పెద్ద ఎత్తున మోహరించాయి. బస్తర్ ప్రాంతంలో తరచూ భద్రతా బలగాలపై అత్యంత వ్యూహాత్మక , భయానక దాడులకు హిడ్మానే కేంద్ర బిందువు అని స్పష్టం అయింది. వామపక్ష తీవ్రవాదం అణచివేతకు భద్రతా బలగాలు తీసుకుంటున్న చర్యలలో హిడ్మా గ్రామం వద్ద పోలీసు చెక్‌పోస్టు ఏర్పాటు అత్యంత కీలక పరిణామంగా మారింది. ప్రత్యేకించి నక్సలైట్లపై తలపెట్టిన మానసిక కుంగుబాటు యుద్ధతరహా నీతిలో ఇది కీలకం అని వెల్లడైంది. ఇక్కడ వెలిసిన క్యాంపు అత్యంత శక్తివంతమైనది.ఈ క్యాంపులో రాష్ట్ర ఎస్‌టిఎఫ్, రిజర్వ్ గార్డు(డిఆర్‌జి), బస్తర్ ఫైటర్స్ దళంతో పాటు సిఆర్‌పిఎఫ్, సుశిక్షిత కోబ్రా బలగాలు, స్థానిక పోలీసు బృందాలు ఉంటాయి. జగర్‌గుండా పోలీసు స్టేషన్ పరిధిలోని ఈ గ్రామంలో ఈ జాయింట్ టీం క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఆదివారం బస్తర్ ప్రాంత పోలీసు ఐజి పి సుందర్‌రాజ్ తెలిపారు. హిడ్మా స్వగ్రామం సుక్మా, బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో ఉంది. ఇక్కడి నుంచే ఆయన తన దళాలతో పెద్ద ఎత్తున చాకచక్యంగా భద్రతా బలగాలపై దాడులకు కార్యాచరణకు దిగడం జరుగుతోందని పసికట్టారు.ఇటువంటి పలు దాడుల క్రమంలో భద్రతా బలగాలు భారీగా నష్టపోయ్యాయి. దీనిని నివారించేందుకు ముందుగా ఈ కేంద్ర బిందువును టార్గెట్ చేసుకోవాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. మావోయిస్టుల పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ(పిఎల్‌జిఎ) దక్షిణ బస్తర్‌లో పలు దాడులకు పాల్పడింది. ఈ దళానికి చాలాకాలం హిడ్మా అధినేతగా ఉన్నారు. గత నెలలోనే ఈ కీలక దళం ప్రత్యక్ష బాధ్యతలను బర్సే దేవా తీసుకున్నాడు.

నాటో ఉన్మాదానికి ఉక్రెయిన్ బలి

ఇజ్రాయిల్‌పై ఇరాన్ జరిపిన ప్రతిదాడి పశ్చిమ దేశాలకు కొత్త సమస్య, ఒత్తిడిని ముందుకు తెచ్చింది. ఇజ్రాయిల్ మాదిరి తమకు గగనతల దాడుల నుంచి రక్షణ ఛత్రాన్ని ఎందుకు కల్పించరంటూ నాటో కూటమి దేశాలను ఉక్రెయిన్ ప్రశ్నిస్తోంది. ఒక టీవితో మాట్లాడుతూ జెలెన్‌స్కీ ఇదే అంశాన్ని ముందుకు తెచ్చాడు. రష్యా ప్రారంభించిన సైనిక చర్య 785వ రోజుకు చేరింది. తన సరిహద్దుకు సమీపంలో ఉన్న చెర్నిహివ్ పట్టణంపై రష్యా ప్రయోగించిన మూడు క్షిపణులు 17 మంది ప్రాణాలు తీశాయి. మాకు అవసరమైనన్ని ఆయుధాలు సరఫరా చేయకపోతే మేమెలా ప్రతిఘటించాలి అంటూ పశ్చిమ దేశాల పావుగా మారిన జెలెన్‌స్కీ ఆర్తనాదాలు చేస్తున్నాడు. క్షిపణి దాడుల నుంచి రక్షణకు చర్యలు తీసుకోవాలని నాటో అధిపతి స్టోల్టెన్‌బర్గ్ కోరటం, సిద్ధం సుమతీ అన్నట్లుగా మరిన్ని పేట్రియాట్ క్షిపణి నిరోధక వ్యవస్థలను తరలించాలని జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ షఉల్జ్ ప్రకటించాడు. రష్యా హైపర్‌సోనిక్ క్షిపణులను అడ్డుకొనేందుకు తమ దగ్గర ప్రస్తుతం ఒకే ఒక్క పేట్రియాట్ ఉందని, మరో ఏడు కావాలని బ్రసెల్స్‌లో సమావేశమైన ఐరోపా సమాఖ్య నేతలను జెలెన్‌స్కీ కోరాడు. తమకు తగినన్ని ఆయుధాలు అందచేసి ఉంటే చెర్నిహివ్ మీద రష్యా దాడిని ఎదుర్కొని ఉండేవారమన్నాడు. ఇజ్రాయిల్‌కు మిత్రదేశాల అండతో పాటు రక్షణ చత్రం ఉన్నకారణంగానే ఇరాన్ దాడులను జయప్రదంగా ఎదుర్కొన్నదని లేనట్లయితే రక్తం పారేదని, అదే మాదిరి తమకూ ఇతర దేశాల రక్షణ అవసరమని, లేని కారణంగా రష్యా దాడులను నివారించలేకపోతున్నామని జెలెన్‌స్కీ చెబుతున్నాడు. జెలెన్‌స్కీ సభ్య దేశం కాకున్నప్పటికీ నాటో దేశాలు రక్షిస్తున్నాయని, దాన్నే తమకూ ఎందుకు వర్తింప చేయరని ప్రశ్నించాడు. అమెరికా సాయం వెంటనే విడుదల చేయకపోతే తామ గెలిచే అవకాశం లేదన్నాడు. రష్యా దగ్గర పది ఫిరంగి గుండ్లు ఉంటే తమ దగ్గర ఒకటే ఉన్న కారణంగా వారు తమను వెనక్కు కొడుతున్నారని చెప్పాడు. కందకాల్లో ఉన్న తమ మిలిటరీని వెలుపలికి రప్పించేందుకు టియర్‌గ్యాస్ వంటి వాటిని రష్యా పంపుతున్నదని ఉక్రెయిన్ కొత్తగా ఆరోపించింది. రష్యా డ్రోన్లన్నింటినీ కూల్చివేస్తున్నట్లు ఇంతకాలం చెబుతున్న అధికారులు తమ సైనికులు ఉన్న కందకాలపై డ్రోన్లతో గ్యాస్ బాంబులు వేస్తున్నట్లు చెప్పటం విశేషం. పశ్చిమ దేశాల జీవాయుధ ప్రయోగశాలలు ఉక్రెయిన్‌లో ఉన్నట్లు, రసాయనిక ఆయుధాలను ఉపయోగిస్తున్నట్లు రష్యా చెబుతున్న సంగతి తెలిసిందే. గాజాలో ఆసుపత్రులు, నిరాశ్రయులు తల దాచుకున్న సహాయ శిబిరాల మీద ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను సమర్థిస్తున్న ఉక్రెయిన్ మరోవైపు రష్యన్ దాడుల్లో తమ ఆసుపత్రులు, పౌరుల మౌలిక సదుపాయాలు దెబ్బ తింటున్నట్లు ఆరోపిస్తున్నది. రెండు సంవత్సరాలు దాటిన సైనిక చర్యలో ఇప్పటి వరకు 18 శాతం ఉక్రెయిన్ ప్రాంతాలను (స్వాతంత్ర్యం ప్రకటించుకున్న రెండు ప్రాంతాలతో సహా) రష్యా అదుపులో ఉన్నట్లు చెబుతున్నారు. తాజాగా మరిన్ని ప్రాంతాలను స్వాధీనం చేసుకొనేందుకు ముందుకు పోతుండగా జెలెన్‌స్కీ మరిన్ని ఆయుధాలు కావాలని కోరుతున్నాడు. ఎన్ని ఆయుధాలు ఇచ్చినా ఎంతగా ప్రచారం చేసినా ఇప్పటి వరకు జరిగిన పరిణామాలను బట్టి ఉక్రెయిన్‌కు ఒరిగేదేమీ లేదని తేలింది. రష్యాను ఎదుర్కొనే సత్తా లేదని ఎరిగినప్పటికీ జెలెన్‌స్కీ ఎందుకు ఇంకా పశ్చిమ దేశాల సాయం కోసం పాకులాడుతున్నాడు. రెండేళ్లుగా సాధించలేనిది మరో రెండేళ్లు ఆయుధాలు ఇచ్చినా సాధించగలడా అన్న ప్రశ్నలు ఎవరికైనా తలెత్తటం సహజం. అయినా అతడలా ప్రవర్తిస్తున్నాడంటే పశ్చిమ దేశాల చేతిలో బందీగా మారినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. రష్యాకు వ్యతిరేకంగా ఆయుధాలను మోహరించం, దాని సార్వభౌమత్వానికి ఎలాంటి ముప్పు తలపెట్టం అనే ఒక్క మాట నాటో నోటి నుంచి వస్తే తక్షణమే దాడులు ఆగుతాయని తెలుసు. అయినప్పటికీ అదేమీ తెలియనట్లు ఆయుధాలిస్తాం, కొట్టండి, చావండి అన్నట్లుగా జర్మనీ స్పందన ఉంది. పార్లమెంటు ఉభయ సభలు ఉక్రెయిన్‌కు ప్రకటించిన సాయానికి ఆమోద ముద్ర వేస్తే వెంటనే సంతకం చేస్తానని, ఇరాన్ లేదా రష్యా ఎట్టి పరిస్థితిలోనూ విజయం సాధించకూడదని ప్రపంచానికి సంకేతం పంపాలని జోబైడెన్ రిపబ్లికన్లను కోరాడు. ఇది యుద్ధోన్మాదం తప్ప మరొకటి కాదు. ఉక్రెయిన్‌ను మరింత నాశనం చేసేందుకే పూనుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.ప్రపంచంలో అనేక దేశాలు ఏదో ఒక రకంగా కయ్యానికి కాలు దువ్వుతున్నాయి. నిలకడగా ఉండలేకపోతున్నాయి. ఏ దేశం బలహీనంగా ఉంది, ఏ దేశం మనకు మద్దతు పలుకుతది, ఎవరితో ఘర్షణకు దిగుదాం అని ఆలోచిస్తున్నాయి. ఎందుకు దీనికి కారణం ఆయుధ పోటీయేనా? లేక అగ్రరాజ్యాలు తెర వెనుక నుండి నడిపిస్తున్నాయా? ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వైరుధ్యం, గత కొన్ని సంవత్సరాలుగా రష్యా, ఉక్రెయిన్ సంక్షోభం, సిరియా అంతర్యుద్ధం, ఇజ్రాయెల్ – పాలస్తీనా యుద్ధం, ఇజ్రాయెల్–గాజా యుద్ధం, సరిహద్దు వెంట ఇండియాతో చైనా, పాక్ వైరుధ్యాలను చూస్తూనే ఉన్నాం.ప్రపంచ దేశాల మధ్య సఖ్యత కుదుర్చడం లేదా ఎవరి మధ్య వైరుధ్యం వస్తాదా అని ఎదురు చూసి, అమెరికాకు అనుకూలంగా లేని దేశం పక్షాన నిల్చొని, ఉన్న వైరుధ్యాన్ని ఇంకాస్త పెద్దది చెయ్యడమేనా పని? ప్రపంచంలో నాటి నుండి నేటి వరకు దునియాకే పెద్దన్నలుగా చెలామణి అవుతున్న అమెరికా, రష్యాలు ఏమని సందేశం ఇస్తున్నాయి. ఆర్థికంగా కొట్టుమిట్టాడుతూ బలహీనపడుతున్న అనేక దేశాలకు చేయ్యి అందించి వారి సరసన చేర్చుకోవడం చేయొచ్చుగా.అలా లేదు ఏ దేశానికి ఆయుధాలు పంపిద్దాం, ఎవరికి సైనిక బలంతో మద్దతు ఇద్దాం, ఎవరిని ఇరకాటంలో పెడుదాం అనే ధోరణితో ప్రపంచాన్ని ముందుకు తీసుకువెళ్ళాలి అనే సందేశమేనా వారి ఎజెండా. భవిష్యత్తు తరాలకు యుద్ధమే ఎరుగకూడదు అనే ఉద్దేశంతో ప్రపంచ శాంతి కోసం స్థాపించబడిన ఐక్యరాజ్య సమితిలో కీలక పాత్ర పోషించి, వారి గుప్పెట్లో పెట్టుకొని, కనుసన్నలలో నడిపిస్తున్నారు.ఇదేనా శాంతికి సంకేతం. అగ్రరాజ్యాల మధ్య అనేక మంది అమాయకులు బలి అవుతున్నారు నేడు. ఇటు పక్క చైనా ఏ రకంగా భారత్‌ను దెబ్బతీయ్యాలి అనే ధోరణినే తప్ప మరో ధ్యాస లేదు. ఎక్కడ అంతర్జాతీయ మార్కెట్‌లో క్రియాశీలక పాత్ర పోషిస్తాదో, ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యదేశంగా అవతరిస్తాదో అని కంటి మీద కునుకు లేకుండా ఉంది. భారత్ మీద వైర్యానికి తెరలేపుటకు సిద్ధంగా ఉంటది. భారత్, పాకిస్తాన్ మధ్య ఘర్షణ వాతావరణం సృష్టించడం కోసం సంసిద్ధంగా ఉంటుంది.

పపంచంలోని అనే క దేశాల మధ్య యుద్ధం జరుగుతోంది. ఇదంతా చూస్తుంటే మూడో ప్రపంచ యుద్ధం ఎంతో దూరంలో లేదని అనిపిస్తోంది. రష్యా, చైనాలతో అమెరికా సంబంధాలు సరిగా లేవు. ఉక్రెయిన్‌ను నాశనం చేస్తామని రష్యా ప్రతిజ్ఞ చేసింది. మరో వైపు ఇజ్రాయెల్ హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధం గాజాలో విధ్వంసం సృష్టించింది. ప్రపంచంలో మరో యుద్ధమంటూ మూడవ ప్రపంచ యుద్ధమే సంభవిస్తే ఇక ఈ భూమి మీద జీవరాశి మనుగడ ఉండదు. పూర్తి వినాశనానికి దారి తీస్తుంది. ఇలా అని తెలిసి కూడా అగ్రరాజ్యాలు వాటి బలాబలాల నిరూపణకు ఎంతటి దాష్టీకానికి అయినా పాటుపడుతారా? రెండు లేదా అంతకంటే ఎక్కువ సమూహాలు సైనిక ఆధిపత్యంలో పోటీ పడినప్పుడు ఆయుధ పోటీ జరుగుతుంది. ఇది రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశాల మధ్య ఉన్నతమైన సాయుధ బలగాలను కలిగి ఉండటానికి పోటీని కలిగి ఉంటుంది.రెండవ ప్రపంచ యుద్ధాన్ని ముగించడానికి అమెరికా అణ్వాయుధాలను ఉపయోగించడం వలన సోవియట్ యూనియన్ అటువంటి ఆయుధాలను సంపాదించడానికి నిశ్చయాత్మకమైన, త్వరలో విజయవంతమైన ప్రయత్నానికి దారి తీసింది. ఆ తర్వాత రెండు అగ్ర రాజ్యాల మధ్య సుదీర్ఘ కాలంగా అణు ఆయుధ పోటీ జరిగింది. సోవియట్ యూనియన్ తన మొదటి అణు పరీక్షను 1949లో నిర్వహించింది. 1956 చివరి నాటికి అమెరికా వద్ద 2,123 వ్యూహాత్మక వార్‌హెడ్‌లు, సోవియట్ యూనియన్ వద్ద 84 ఉన్నాయి. ఆ సంఖ్య తరువాతి 30 సంవత్సరాలలో వేగంగా పెరిగాయి. అమెరికా ఆయుధాగారం 1967లో 31,000 కంటే ఎక్కువ వార్‌హెడ్‌ల వద్ద గరిష్ట స్థాయికి చేరుకుంది. సోవియట్ ఆయుధగారం సుమారు 20 సంవత్సరాల తర్వాత 40,000 కంటే ఎక్కువ స్థాయికి చేరుకుంది. 1990 ప్రారంభంలో ప్రచ్ఛన్న యుద్ధం ముగియడంతో ఆ ఆయుధ పోటీ ముగిసింది. అయితే, 2019లో, రష్యా ఒప్పందాన్ని అనేక సార్లు ఉల్లంఘించిందని పేర్కొంటూ అమెరికా తను అదే ధోరణిలో ప్రయాణించింది.

రైతుల్లో ఆశల జల్లులు

ఈ ఏడాది దేశంలో సాధారణం కన్నా మించి వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం, స్కైమెట్ ముందస్తు అంచనాలు రైతులకు ఆనందం కలిగించే శుభవార్త. ఈ దఫా కూడా ఎల్‌నినో (వర్షాభావ) పరిస్థితులే ఉంటాయనే వార్తల మధ్య వర్షాలు దండిగానే కురుస్తాయనే ఐఎండి అధికారిక ప్రకటన ఒక్క వ్యవసాయ రంగంలోనే కాకుండా దానికి అనుబంధంగా ఉన్న అన్ని రంగాలకు కూడా ఆనందకరమైన వార్తనే. అయితే గత ఖరీఫ్ సీజన్‌కు ముందు కూడా ఐఎండి సాధారణ వర్షపాతమే నమోదవుతుందనీ ముందస్తుగానే ప్రకటించినా ప్రస్తుత సీజన్‌లో 94 శాతం వరకే వర్షపాతం నమోదు కావడంతో రైతుల్లో ఇంకా వానలపై నమ్మకం కలగడం లేదు.అభివృద్ధి చెందిన దేశాల మాదిరిగా మన దేశంలో కూడా వర్షాలు, వరదలు, ఎండలు, అతిశీతలం లాంటి వాతావరణ పరిస్థితులను ఖచ్చితంగా అంచనా వేసే ఆధునిక వ్యవస్థ ఇంకా ఇక్కడ ఏర్పాటు కాలేదు. అమెరికాలో రైతులే కాకుండా ప్రజలు కూడా అక్కడి వాతావరణ హెచ్చరికల గురించి అధికారిక వాతావరణ వ్యవస్థలపై ఎక్కువగా ఆధారపడతారు. అక్కడి అంచనాలు దాదాపుగా 99 శాతం ఖచ్చితంగా ఉంటాయి. ఆ స్థాయిలో మనకింకా వాతావరణ వ్యవస్థలు ఏర్పడలేదు. దీని కారణంగానే మన వాతావరణ అంచనాలపై పూర్తిగా విశ్వాస పరిస్థితి ఏర్పడలేదు. అయినా అనుకూల దృక్పథంతో మనకు వచ్చే సీజన్‌లో మంచి వర్షాలే కురుస్తాయని ఆశిద్దాం.దానికి తగినట్లుగా వ్యవసాయ శాఖ ప్రణాళికలను సిద్ధం చేయాలి. ఒకవేళ వాతావరణం అనుకూలించకపోతే అందుకు తగినట్లుగా ప్రత్యామ్నాయ ప్రణాళికలతో యంత్రాంగం సిద్ధంగా ఉండాలి. ఇక ఐఎండి అంచనాలను పరిశీలిస్తే, సాధారణం అంటే జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో నైరుతి రుతుపవనాల కారణంగా సుదీర్ఘకాల సరాసరి వర్షపాతం 96 నుంచి 104 శాతం వరకు 868 మి.మీ వర్షం కురుస్తుందని ప్రామాణికంగా అర్థం చేసుకోవాలి. జాతీయ స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ వాటా 17.6 శాతమే. ఇది రకరకాల కారణాల వల్ల ప్రతియేటా తగ్గుతూ వస్తున్నది.ఇది ఆందోళనకర పరిణామమే. అయితే జాతీయ ఆదాయానికి వర్షాధార పంటభూముల నుంచి వచ్చే ఆదాయం 55 నుంచి 60 శాతం వరకు ఉంటుంది.

దేశం సగానికి సగం సాగు భూముల్లో 141.4 మిలియన్ హెక్టార్ల భూములు నీటి పారుదల సౌకర్యం లేనివి.కేవలం వర్షాధారంగానే సాగు అవుతుంటాయి. ఐదింట మూడొంతుల కంటే ఎక్కువ మంది రైతులు ఎలాంటి నీటిపారుదల సౌకర్యం లేక తమ భూములను వర్షాధారంగా పండించుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో వర్షాలు విస్తారంగా కురిసే అవకాశం రైతులకు శుభవార్త గానే పరిగణించక తప్పదు. అయితే ఈ ముందస్తు అంచనాలు ఎప్పుడూ కచ్చితంగా ఉండవు. గత ఏడాది ఐఎండి (భారత వాతావరణ విభాగం) సాధారణ వర్షపాతం ఉంటుందని ముందుగా తెలియజేసినప్పటికీ, సాధారణం కన్నా తక్కువ గానే సుదీర్ఘకాల సరాసరిలో 94 శాతం వరకే వర్షం కురిసింది. సాధారణం లేదా సాధారణం కన్నా మించి వర్షపాతం అన్న అంచనాలు ఆయా సీజన్‌లో మొత్తం వర్షపాతాన్ని సూచిస్తాయి తప్ప ప్రాదేశిక, తాత్కాలిక వర్షపాతం పరిస్థితిని చెప్పలేవు.